# <u>ఉక్రయిన్ లో ఇటీవలి పరిణామాలపై మీడియా ప్రశ్నలకు విదేశీ ప్రవక్త జవాబు</u>

మే 7, 2014

ఉక్రయిన్ లో ఇటీవలి పరిణామాలపై మీడియా అడిగిన ప్రశ్నకు విదేశీ ప్రవక్త ఈ క్రింది విధముగా సమాధానమిచ్చారు:

" ఓడెస్సా లో ఇటీవలి జరిగిన విషాదకరమైన ప్రాణ నష్టానికి, ఉక్రయిన్ ప్రజలకు భారత్ తన ప్రగాఢ సంతపాన్ని తెలియ చేస్తుంది. ఉక్రయిన్ లో గత కొంత కాలముగా పెరుగుతున్న సంక్షోభము మరియు హింసాత్మక ఘటనలు భారత్ ను ఆందోళన పరుస్తున్నాయి. హింసను విడనాడి, ఇటీవలి అంగీకారములపై నిర్మింపబడిన, అందరి యొక్క చట్టబద్ధమైన అవసరములను పరిగణన లోకి తీసుకొనే రాజకీయ మరియు దౌత్య సమాధానాన్ని వెదక వలసిందిగా అన్నీ వర్గాలకు భారత్ మరల ఇంకొకసారి విజ్ఞప్తి చేస్తుంది.

న్యూ ఢిల్లీ

మే 7, 2014